# దేవుని ప్రజలలో దేవుని రాజ్యము

## God's Kingdom within His People

## ఉపోద్ఘాతము

బైబిలులోని దేవుని కథ, తన నిత్యరాజ్యములో పిల్లలను కలిగిఉండుటకు మానవులను సృజించుట కొరకైన దేవుని ఉద్దేశమును గూర్చినదైయున్నది. పేతురు చెప్పినట్లుగా, "చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించి" 2 పేతురు 1:16 చెప్పబడినది కాదు. అయితే, "మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి" 2 పేతురు 1:21. ఈ సందర్భములో బైబిలు దేవుని వాక్యమైయున్నది (2 తిమోతి 3:16, 17). పాత నిబంధనలో దేవుని కథలు, తన నిబంధనల యందు విశ్వాసము కలిగిన ప్రజలలో దేవుడు తన రాజ్యమును ఎలా కొనసాగించినాడో దానిని గూర్చినవైయున్నవి (ఆది. 2:15-17; 22:16-18; యెషయా 61:8; లూకా 17:20, 21; గలతీ. 3:15-18; హెబ్రీ. 8:6-12). క్రొత్త నిబంధన "మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను" లూకా 24:44 వ్రాయ బడినవాటి నెరవేర్పు ఎలా అయినదో క్రైస్తవులు అర్థము చేసికొనునట్లు ఈ కథలు సహాయపడతాయి.

విని, నమ్మి మరియు ఆయన క్రొత్త నిబంధననందలి విశ్వాసము ద్వారా అంగీ కరించిన వారి కొరకు యేసుక్రీస్తు ద్వారా ఆయన ఏర్పాటుచేసిన "క్రీస్తునందు" రాజ్యము దేవునికి ముందే తెలుసు. భవిష్యత్ జ్ఞానము అనుమాట ప్రొగినోస్కొ (proginosko) అను గ్రీకుమాట నుండి తర్జుమాచేయబడినది. ఇది దైవ జ్ఞానమునకు సంబంధించిన క్రియా రూపకము (వైన్స్ గ్రీకు నిఘంటువు). దీని అర్థము "ముందుగా ఎరుగుట." ఎఫెసులో దేవుని రాజ్యమును గూర్చి అపొస్తలుడైన పౌలు బోధించినది దేవుని భవిష్యత్ జ్ఞానమైయున్నది. అపొ. కార్య. 19:8; ఎఫెసీ. 1:3-14 చూడండి. "జగత్తు పునాదికి ముందే" "క్రీస్తునందు" రాజ్యము దేవుని మనస్సునందున్నది. 4.వ. ఈ ఆత్మీయ రాజ్యము, యేసుక్రీస్తు ద్వారా దేవుని పరిపాలనా పరిధిలో ఉన్నది; కాబట్టి అది దేవుని రాజ్యము. ఇది యేసుక్రీస్తు తిరిగి దేవునికి అప్పగించు దేవుని రాజ్యపు పరిమాణమైయున్నది (1 కొరింథీ. 15:24). సాతాను రాజ్యము వేరే పరిధిలో ఉన్నది; మంచి చెడులు ఎరుగు సామర్థ్యముతో పరిపక్వత చెందిన ప్రజల లోకమది (యోహాను 18:36; 1 యోహాను 2:15-17).

క్రైస్తవుల హృదయములనందలి దేవుని పరిపాలన, దేవుని రాజ్యము యొక్క ఉనికిని గుర్తిస్తుంది. దేవుని చిత్తము ఎక్కడ జరిగించబడుతుందో అక్కడ దేవుని పరి పాలన ఉంటుంది. క్రొత్త నిబంధనలో "క్రీస్తునందు"గా పిలువబడిన దాని అభివృద్ధి కొరకు దేవుని "భవిష్యత్ జ్ఞానము" శక్తిగల ఆధారమైయున్నది. క్రైస్తవుల మనస్సులు, హృదయములలో ఆయన చిత్తము అంగీకరించబడునట్లు "అంత్యదినముల కాలము"లో ఈ రాజ్యమును స్థాపించుట దేవుని ఉద్దేశమైయున్నది. క్రీస్తు రాజ్యము యొక్క శక్తి, కృప ద్వారా దేవుని ప్రత్యక్షత తెలియజేయబడినది.

ఆయన నిత్యరాజ్యములో పిల్లలను కలిగియుండుట దేవుని చిత్తమైయున్నది. ఆయన తెలిసికొనవలెనని నిర్ణయించుకొనినది జరుగునట్లు చేయుటకు తన చిత్తమును నియంత్రించు శక్తి దేవునికి ఉన్నది. అతని/ఆమె పక్షముగా పిల్లలుగా అభివృద్ధి చెందుటకు వ్యక్తిగత ఎన్నిక అవసరమైయుండుటవలన ఇది ప్రతి మానవునిలో సంభ వింపకపోవచ్చును. ఇది భూమిమీద శేషముగా ఉన్న ప్రజలలో మాత్రమే సంభవి స్తుంది. ఎందుకంటె, అది ఎంత కాలము పడుతుందో అంతకాలము వేచియుండు ఓర్పు దేవుడు కలిగియున్నాడు. సర్వశక్తిమంతుడైన దేవుడు ప్రేమాస్వరూపి మరియు దీర్ఘశాంతుడునైయున్నాడు.

యేసుక్రీస్తు తన తండ్రియైన దేవుని చిత్తమును నెరవేర్చు నిర్ణయమును తన మనస్సునందు కలిగిఉన్నాడు (యోహాను 12:49, 50; మత్తయి 26:42). ఆయన భూమిమీద ఉండగా అలా చేసినాడు, ఆయన ఇప్పుడింకా మనరాజు మరియు యాజకుడుగా దానిని కొనసాగిస్తున్నాడు. మానవులు తమ "స్వచిత్తమును జరిగించు" సామర్థ్యము కలిగిఉన్నారు. ఒక వ్యక్తి యొక్క చిత్తము, అతడు/ఆమె మనస్సులో కలిగియున్నదానికి మరియు వారి ప్రవర్తనకు మధ్య పనిజేస్తుంది (1 కొరింథీ. 7:37). మనము దేవుని పోలికలో సృజింపబడియున్నాము. ఆయన చిత్తమువలె మన చిత్తము పనిచేయునట్లు మన చిత్తము నియంత్రింపబడవచ్చును. వ్యక్తిగత బైబిలు అధ్యయనము, మన స్వకీయమై నమ్మిక మరియు దేవుని వాక్యమును విశ్వసించుట మనభక్తి అవుతుంది. పరిపక్వత చెందిన క్రైస్తవులు క్రీస్తు మనస్సు కలిగి ఉంటారు; కాబట్టి మన స్వంత గురి దేవుని చిత్తమును జరిగించుటయైయున్నది (1 కొరింథీ. 2:16). "ఆయన నీతిమంతుడని మీరెరిగియున్న యెడల నీతిని జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదుము" 1 యోహాను 2:29. "దీనిని బట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడును. నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులుకారు" 1 యోహాను3:10.

"ఆయన ప్రజలలో దేవుని రాజ్యము" యొక్క ప్రత్యక్షతను గూర్చి ఈ పాఠములో ఊహను అభివృద్ధిపరచుకొనుట కొరకు పైనచెప్పిన వేదాంతములను చూచుట మంచిది.

## పాఠము

దేవుని పాతనిబంధన వృత్తాంతములలో ఆయన ప్రజలలో ఆయన రాజ్య ప్రత్యక్షతను కనుగొనుటకు, క్రింది వ్యక్తుల మరియు వేదాంతముల ప్రతిచర్యను మనమెరిగియుండవలసిన అవసరమున్నది.

1. సర్వశక్తుడైన దేవుని యొక్క ప్రసన్నత ఈ కథనందున్నది. కృపద్వారా "తన స్వకీయ సంకల్పము"ను 2 తిమోతి 1:9, 10 నెరవేర్చుటకు ఆయన చూస్తున్నాడు.
2. సర్వశక్తుడైన దేవుని ద్వారా స్త్రీ, పురుష శరీరములలో ఆయన పోలికలో ఉన్న ఆత్మతో సృష్టింపబడిన "జీవాత్మలు," వారి సహజ అవసరతల కొరకు సంతృప్తిని వెదకుచుఉన్నవి (ఆది. 1:27; 2:7; గలతీ. 3:28).
3. "దేవుని రాజ్యము మీ మధ్యనే ఉన్నది" (ఇంగ్లీషులో మీలోనే) అని యేసు ప్రకటించి నట్లుగా, లోపలినుండి బయటకు వెళ్ళు ఆత్మీయ ఎదుగుదల క్రమము, జీవాత్మ లలో ఒక స్థాయిలో ప్రత్యక్షపరచబడవలెను. లూకా 17:21; మార్కు 4:26-29; అపొ. కార్య. 20:25; 1 కొరింథీ. 3:7-9.
4. సాతాను శక్తి, ప్రతికూలముగా ఉండి, ప్రజలు దేవుని నిబంధనను మీరునట్లు చేస్తుంది. 1 దిన. 21:1.

బైబిలులోని కథలనందు దేవుని రాజ్యము కనుగొనబడుతుంది. బోధించి, జీవించిన యేసు క్రీస్తువలె ప్రజలలో జీవమును పుట్టించుటకు, అక్కడ మొదటి మూడు తత్వములు ఐక్యముగా పనిజేస్తున్నాయి (యోహాను 3:21). దేవుని రాజ్యము క్రైస్తవులలోనికి వచ్చినట్లు పాత నిబంధనలోని దేవుని ప్రజలలోనికి రాలేదు ఎందుకంటె, "క్రీస్తునందు" ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములన్ని మనము కలిగియున్నాము. మెస్సీయ కొరకు కాలము సంపూర్తి కాలేదు; కాబట్టి దేవుడు "పూర్తి హక్కుల"తో తన పిల్లలయందు ఆయన రాజ్య జీవితమును కలిగిఉండలేదు (గలతీ. 4:1-7). అయితే దేవుని గురి ఇంకా అలాగే ఉన్నది. ఆయన నిత్య రాజ్యములో పిల్లలను జతచేయుట, ఆయన ప్రణాళిక అవుట వలన, రాజ్య సంస్కృతి కొంత స్థాయిలో ఆయన పిల్లలలో ఉంచ వలసియున్నది.

యేసుక్రీస్తు అనేకమంది కుమారులను మహిమకు తెచ్చుటపై ఆధారపడి, జీవాత్మలలో తన రాజ్యమును నిర్వహించుట కొరకు సృష్టి ప్రారంభమునుండి దేవుడొక ఆధార పద్ధతిని ఉంచినాడు. (హెబ్రీ. 2:10; ప్రకటన 3:21). ఒకటి, దేవుని కొరకు శక్తిగల ప్రతి బిడ్డ భౌతిక కుటుంబములో పుట్టునట్లు, భౌతిక కుటుంబమును అందిం చుటకు, ఈ పద్ధతి కొరకైన ఆయన ఆధారము, వివాహ నిబంధనను కలిగిఉన్నది (యెషయా 43:6, 7). రెండు, ప్రతి వ్యక్తి యొక్క జీవిత కాల భౌతిక శరీర అవసర తల కొరకు భూగోళము సృజింపబడినది (కీర్తన 8:1-9). మూడు, మనుష్యులు మంచి చెడులు ఎరుగగల వారగుటవలన, పరిపక్వత చెందినవారు చెడుకు బదులు మంచిని ఎన్నుకొనవలసిన బాధ్యత కలిగియుండుటవలన, దేవునికృప అనుగ్రహించబడినది (ఆది. 6:8; రోమా 12:21). నాలుగు, జీవించువారి ఆత్మలు దేవునిదగ్గరనుండి వచ్చుటవలన, ఆయన మానవ ఆత్మలకు జీవనియ మమును అనుగ్రహించినాడు (ఆది. 26:5; రోమా 8:2). "శ్రేష్టమైన ప్రతి ఈవియు సంపూర్ణమైన ప్రతివరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్ద నుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనమువలన కలుగు ఏ ఛాయయైనను లేదు" యాకోబు 1:17 అనిచెప్పినప్పుడు యాకోబు పైనచెప్పిన మరియు ఇతర ఆధారములన్ని తనమనస్సునందు కలిగియుండవచ్చును.

భూమిమీద దేవుని రాజ్యప్రత్యక్షత ఆయన ప్రజలలో కనుగొనబడుట వలన, ఇతర ప్రజలలో దాని ప్రత్యక్షత యొక్క వాస్తవికతను ప్రకటించుట సమస్య అవు తుందని మనము ఎరుగవలసియున్నది. ఆ పని, తీర్పు తీర్చుటను కోరుతుంది. దేవుడు దీనిని నిర్ణయించగలడు, అయితే, పాత నిబంధన కథలలోని ఆయన సమాచా రముపై ఆధారపడి మనము కేవలము ఊహించగలము. ఒకటి, దేవుని ప్రత్యక్షత; రెండు, ఆయన కృపవలనైన సమాధానము; మూడు, అతనిలో దేవుని చిత్తము సాధన చేయబడుతున్న వ్యక్తి. ఇవి ఎక్కడ కనుగొనబడతాయో అక్కడ ఆ వృత్తాంతముల యందు బయలుపరచబడిన విషయమును ఆధారము చేసికొని మన ఊహ ఉండ వలెను (మత్తయి 7:24).

కృపకు సంబంధించి ఏదెను తోట విడిచిపెట్టబడినది. దేవుడక్కడ ఉన్నాడు మరియు ఆదాము హవ్వలు దేవుని చిత్తమును జరిగిస్తున్నారు; అనగా, నిబంధనకు సంబంధించి వారు స్వచిత్తులవునట్లు సాతానుడు వారికి బోధించువరకు స్వచిత్తమైన ఎన్నిక చేసికొనునట్లు దేవుడు ఆదామును ప్రోత్సాహించినాడు. ఆదాము తన చిత్త ప్రకారము జీవముగల ప్రతి దానికి పేరుపెట్టినాడు (ఆది. 2:19). ఒక వృక్షము తప్ప "తోటలో ఆమె ఎన్నుకొను ఏ చెట్టు ఫలము"నైన కోసికొని తినవచ్చును (ఆది. 2:15-17). భౌతికముగా ఆత్మీయముగా రెండు విధముల దేవుడు జీవాత్మలను సృజించిన పద్ధతికి ఏదెను తోట పరిసరములు మంచిగా ఉన్నవి. సృష్టిలో ఆయన ఉద్దేశప్రకారము అది మానవజాతికి, దేవునికి మంచిది. వారి దుష్టకోరికలను అనుసరించివచ్చు పాపముతో ఉన్న ప్రజల కొరకు అది అభివృద్ధి పరచబడలేదు (యాకోబు 1:13-15; 2 పేతురు 2:19). మానవుల పాపమును బట్టి దేవుడు ప్రవేశ ద్వారమును మూసివేసినాడు (ఆది. 3:24).

పురుషుడైన ఆదాము, స్త్రీయైన హవ్వయందు దేవుడు సృజించిన సహజ అవసరతల కొరకు; వారి భౌతిక సాంఘిక అవసరతల కొరకు; ఒకరితో ఒకరికి లైంగిక అవసరతల కొరకు; వ్యక్తిగత సాధన, మహిమ కొరకు అన్నీ స్థిరపరచి ఉంచినాడు. "దేవుని కంటె వానిని కొంచెము తక్కువ వానిగా చేసియున్నావు మహిమా ప్రభావము లతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు" కీర్తన. 8:5. అది అక్షరార్థముగా భూమి మీద పరలోకము. ఆదాము, హవ్వనందు దేవుని రాజ్యము యొక్క పరిమాణమున్నది. ఎందుకు, ఎలా ఆయన ప్రజలను సృజించెనను దానిపై ఆధారపడి

దేవుడు అన్ని ఏర్పాట్లు సిద్ధపరచి ఉంచినాడు. పైన చెప్పిన నాలుగు విషయములను మనస్సు నందుంచుకొని, ఆదికాండము మొదటి మూడు అధ్యాయములను జాగ్రత్తగా చదవండి. ఆదాము హవ్వలనందు దేవుడు తన రాజ్యపు జీవమును నిర్వహించు చున్నాడు, సాతానుడు విరోధిగా అక్కడ ఉన్నాడు.

మిగిలిన దేవుని కథ ఆదికాండము నాలుగవ అధ్యాయములో ప్రారంభమవు తుంది. అది దేవుని కృప ప్రత్యక్షతతో ఆయన రాజ్యమునందలి మానవుల స్థాయిని గూర్చినది. మానవులు దేవుని మహిమను పొందలేకపోయినారు (రోమా 3:23) సాతానుడు తన లక్ష్యమును చేరుకొని యున్నాడు. పరిపక్వత చెందిన ప్రజలు "మంచి చెడులు ఎరుగు" సామర్థ్యము కలిగి ఉన్నారు మరియు చెడుకు బదులు మంచిని ఎన్నుకొనుటకు దేవుని ద్వారా మరియు మన మనస్సాక్షులద్వారా బాధ్యులైయున్నారు. నాస్తికులు అతడు, ఆమె వారి మనస్సాక్షులతో వ్యవహరించవలసియున్నది మరియు వారేది మంచి ఏది చెడు అని నమ్ముతారో ఆ దీర్ఘజాబితాతో వారి ప్రవర్తన చేరి యుండగా, దానితో వ్యవహరించవలసి ఉంటుంది. ఎందుకటె, "ఆదామునందు," "మంచి చెడులు ఎరుగు" సామర్థ్యము అందరికి సరఫరా అవుటవలన ఇది వారిలో జరుగుతుంది. అపొ. కార్య. 17:26; యాకోబు 4:17 చూడండి.

క్రైస్తవులు ఆయన రాజ్యము నుండి దేవుని వేరుగా ఆలోచించలేరు; కాబట్టి, ఆయన రాజ్యపు జీవము మనలో లేనట్లయితే, ఆయన రాజ్యములో మన జీవమును గురించి మనమాలోచించలేము. 1 యోహాను 4:11-17లో ఈ సూత్రము ఏర్పాటు చేయబడినది. ఏదెను తోటలోని జీవితము దేవుడు మరియు రెండు జీవాత్మల మధ్య వ్యవహారము. సాతాను చేత ఆ ప్రేమ "భంగము" చేయబడిన తరువాత రోజు నుండి మానవులలో ఆ ప్రేమ వ్యవహారమును పునరుద్ధరించుటకు దేవుడు పనిచేసి నాడు (యోహాను 3:16). ప్రజలు విశ్వాసము కలిగియుండుట వలన, ఆయన వారి అవసరతలు తీరుస్తూ ఉండుట వలన పాతనిబంధనలో దేవుడు నిజముగా ప్రేమింప బడిన పరిస్థితులను మనము కనుగొనినప్పుడు, ఖచ్చితముగా దేవుని రాజ్యమును కనుగొంటాము.

పిల్లల సహజ అవసరతలన్నిటిని తలిదండ్రులు తీర్చుటకు ప్రయత్నిస్తారు కాబట్టి పిల్లలు తలిదండ్రులను ప్రేమిస్తారు. స్త్రీ, పురుషులు పరిపక్వత చెంది లైంగిక వాంఛ తృప్తికొరకు వెదకినప్పుడు, దేవుని ప్రజలు వ్యతిరేక లింగము వారిని వివాహము చేసికొంటారు. వారి సహజ అవసరతల కొరకు తృప్తిని కనుగొనుటలో సహాయపడతారని నమ్మినవారిని ప్రజలు ప్రేమిస్తారు. "శ్రేష్టమైన ప్రతియీవియు సంపూర్ణమైన ప్రతి వరమును తండ్రి యొద్ద నుండి వచ్చును" అని మనము నమ్మినప్పుడు మనము దేవుని ప్రేమిస్తాము. శ్రేష్టమైన అంటే ప్రయోజనకరమైన, సంపూర్ణమైన అంటే సమస్తము అని అర్థము. మన ఆత్మలు యేసును పోలి వర్థిల్లుటకు, ఆయన ప్రకృతి చట్టమునకు మరియు ఆయన "స్వాతంత్ర్యమునిచ్చు నియమమునకు" క్రైస్తవుల విధేయత యొక్క ఫలితము దేవుని వరములు (యాకోబు 2:12). క్రైస్తవులు దేవుని ఎందుకు ప్రేమిస్తారు అంటె ఆయన బహుమానము నందలి వారి వ్యక్తిగత విశ్వాసమును బట్టియే.

పాపము ద్వారా ఆత్మీయ మరణము యొక్క సాతాను శక్తి నుండి ఆయన ప్రజలైన మనలను స్వతంత్రులనుగా చేయుటకు, దేవుని ద్వారా ఏర్పాటు చేయబడిన వివిధ యాజకత్వములు కృపను అనుగ్రహించినవి. పాతనిబంధనలో దేవుని రాజ్య ప్రత్యక్షత కొరకు వెదకుచుండగా, మనము మెల్కీసెదెకు మరియు లేవీయ యాజకత్వ ముల అధ్యయనమును మన మనస్సునందుంచు కొనవలెను. మానవుల మధ్య యుక్తముగా కనబడు దేవుని రాజ్యపు వాస్తవికతను చూపుటకు, గత మూడు అధ్యయన ములలో చారిత్రక మరియు ఆత్మీయ పరిస్థితులు వెలుగులోనికి తేబడినవి. మరొక విధముగా, దేవుని రాజ్యములోనికి వారి "విశ్వాస ద్వారము"ను తెరచుటకు సమస్య కలిగియున్న క్రైస్తవులు; ఆయన కుమారుని పంపుటకు కాలము సంపూర్తియగు వరకు దేవుడు ఓర్పుతో ప్రేమతో తన ఉద్దేశము కొరకు ఎలా పనిజేసినాడో తెలిసికొనుటకు దేవునితో పాతనిబంధన కథల ద్వారా కదలవలసిన అవసరం ఉన్నది. వారి మనస్సులు, హృదయములలోనికి దేవుని రాజ్యము వచ్చునట్లు ప్రార్థించమని యేసు తన శిష్యులకు బోధించినాడు. వారు మరియు ఇతర ప్రజలు, వారి ప్రవర్తనా ఫలమును గమనించుట ద్వారా వారి జీవితములలోనికి దేవుని రాజ్యము వచ్చినదని ఎరుగవలసియున్నది (మత్తయి 7:18, 24).

> *పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక; నీ రాజ్యము వచ్చు గాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక; మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము.* *మత్తయి 6:9-13*

ఒక వ్యక్తి యొక్క మనస్సు, ప్రవర్తననందు ఏమి నిర్ణయించబడినదను దాని మధ్య ఏమి జరుగుతుందో దాని పరమార్థమే "చిత్తము." ఒక వ్యక్తి అతడు, ఆమె తన చిత్తమును నియంత్రించుకొను శక్తికలిగియున్నప్పుడు, వారి మనస్సులో ఏమి చేయవలెనని తలంతురో అదే చేస్తారు (1 కొరింథీ. 7:37). ఇది ఎల్లప్పుడు ప్రజలలో పనిచేయదని మనము సాక్ష్యము చెప్పవచ్చును. అయినప్పటికి, దేవుడు తన మనస్సులో ఏదైనా నిర్ణయించుకొన్నప్పుడు, అది జరుగునట్లు చేయగల శక్తి ఆయనకున్నది. కాబట్టి నిర్ణయించినది వాటియందు సంభవిస్తుంది.

"మొదటి నాలుగు పాఠములలో తెలియపరచబడిన మెల్కీసెదెకు యాజకత్వము మరియు లేవీయ యాజకత్వముల అధ్యయనము ఈ వరుస మెట్లను ఎలా అనుసరి స్తుంది?" అని క్రైస్తవులు అడుగవచ్చును. "వాగ్దాన పిల్లల"తో దేవుడు చేసిన నిబంధన లను అర్థము చేసికొనుట

క్రైస్తవులకు ఎందుకు ప్రాముఖ్యము? దయచేసి గత పాఠపు అంశములను తిరిగి పరిశీలించండి. దేవుడు జగత్తు పునాది వేయబడకమునుపే అది ఆయన మనస్సులో ప్రారంభమైనది. మెల్కీసెదెకు యాజకత్వకాలములో జీవించిన అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధన ద్వారా క్రైస్తవులు "వాగ్దాన పిల్లలు" అయినారు. దేవుని కథ కొనసాగే కథ. మనము క్రొత్త నిబంధనను సరిగా చదువకముందు, క్రైస్తవులు ఈ రెండు యాజకత్వముల పనిని అర్థము చేసికొనవలసిన అసవరం ఉన్నది. ముఖ్యముగా హెబ్రీయులకు వ్రాసిన పత్రికను చదువకముందు రెండు యాజకత్వము లను నియమించుటలోని దేవుని కారణమును హెబ్రీ పత్రిక గ్రహీతలు అర్థము చేసికొని యున్నారని గ్రంథకర్త తలంచినాడు.

యేసుక్రీస్తు యాజకత్వమును నమ్మి దానియందు మన విశ్వాసముంచుటకు క్రైస్తవులు హెబ్రీయులకు వ్రాయబడిన పత్రికను అర్థము చేసికొనవలెను. గ్రహీతలకు ఏమి తెలుసో అది మనకు తెలియకపోయినట్లయితే, మనము హెబ్రీ పత్రికను సరిగా చదువలేము. నూతన నిబంధన పత్రికలన్నిటిని చదువుటకు ఇది వ్యాఖ్యాన సూత్రము. యేసుక్రీస్తు యాజకత్వము నందు విశ్వాసములేని క్రైస్తవుడు దేవుని సమీపించలేడు. కాబట్టి, దేవుడు మెల్కీసెదెకు మరియు లేవీయ యాజకత్వములను నియమించి నాడని నమ్ముట నుండి వచ్చు మన విశ్వాసము, యేసుక్రీస్తు యాజకత్వమును అర్థము చేసికొని దానియందు విశ్వాసముంచుటలో ముఖ్యమైన విషయమవుతుంది. అది జీవనియమము; మన విషయమైన ప్రాయశ్చిత్తార్థబలి కొరకు మరియు దేవునితో సహవాస మునందు నిత్యజీవ వాగ్దానము కొరకు యేసు మన ఉత్తరవాదిగా, ప్రధాన యాజకునిగా తన స్వరక్తమును ఉపయోగించినాడు (హెబ్రీ. 8:10-12).

దేవుని రాజ్యమును మరియు దానిలోని జీవమును మానవులకు పూర్తిగా వివరిం చుటకు క్రీస్తు రాకమునుపు, దేవుని రాజ్యము కొరకు మన అన్వేషణను ప్రారంభించు టకు హెబ్రీ గ్రంథకర్త నమ్మకమైన సమాచారమును మనకిచ్చినాడు. (లూకా 4:43; 1 యోహాను 1:1-4). పదకొండవ అధ్యాయము, దేవుని నిబంధనలయందు మరియు ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు శక్తిమంతుడని విశ్వసించిన ప్రజల యొక్క జాబితా పరిశుద్ధాత్మ కలిగియున్నాడు. వారి నీతి ప్రవర్తన యందు వారి విశ్వాసము తెలియపరచబడినది. అదే సమయములో, వారు దేవుని నీతిదానముతో కృపపొందినారు; అయితే, అది వారు ఖచ్చితముగా సరైనది చేసినందుకు కాదుగాని నిబంధనల యందలి వారి విశ్వాసమును బట్టి పొందినారు. దేవుడు తన నిబంధనల యందు వారి కొరకు తన చిత్తమును బలయలుపరచినాడు కాబట్టి వారు మంచి చెడులు ఎరుగగలరు. నిబంధనలు, వారి సహజ అవసరతల తృప్తి కొరకు మార్గములు, సాధనములు కలిగి ఉన్నవి. ఆయన నిబంధనలు ఆయన చిత్తమును బయలుపరచు నవి అవుట వలన; దేవుని రాజ్య జీవనియమములు ఆ నిబంధనలయందున్నవి.

ఉదాహరణకు, దేవుడు తనకు, తన సహోదరునకు ఇచ్చిన నిబంధననందు, హేబెలు యొక్క ప్రవర్తన ఆయన విశ్వాసము యొక్క ఫలితమైయున్నది (హెబ్రీ. 11:4). దేవునితో సహవాసము కలిగియుండుటకు, నిబంధన సహోదరులకు మార్గమును చూపించినది. ఈ సహవాసము, వారి హృదయములు మనస్సులలో, దేవుని పాలన కొరకు ఒక స్థితిని కలిగియుండునట్లు చేసినది. హేబెలు తన విశ్వాసమునకు విధేయుడై నాడు; కాబట్టి, అతడు దేవుని కృప బొంది దేవునితో సమాధానము కలిగిఉన్నాడు (రోమా 5:1). ఫలితము, అతడు దేవుని బిడ్డగా ఆయన మహిమలో పాలుబొందుదునను నిరీక్షణ కలిగి ఉన్నాడు (రోమా 5:2). ఇది అతనిలో దేవుని రాజ్యపు జీవితమును అభివృద్ధిపరచుకొను క్రమమును అనుమతించినది (రోమా 5:3, 4). కయీను దేవుని నిబంధనను తిరస్కరించి తన్నుతాను దేవుని నుండి వేరుపరచుకొనినాడు. దేవుని, ఆయన రాజ్యమును మనము విడదీయలేము. ఆ సమయములో దేవుని పరిశుద్ధాత్మతో సహవాసము కలిగియుండుటకు అనుమతింపబడు బలి హేబెలు కలిగిలేడని మనమర్థము చేసికొనియున్నాము; అయనప్పటికి, ఇది కూడ జగత్తు పునాదికి ముందు దేవుని మనస్సులో ఉన్నది (1 పేతురు 1:18-21). యేసుక్రీస్తు తన చిత్తమును తన తండ్రి చిత్తమునకు లోబరచుకొనుటనుబట్టి, విశ్వాసులైన క్రైస్తవులతో కలిపి, "వాగ్దానము చేయబడిన" దేవుని రాజ్యములో కుమారత్వమును హేబెలు పొందినాడు (హెబ్రీ. 9:15; 11:39, 40). దేవుని రాజ్యపు జీవము క్రీస్తునందు మరియు ఆయన రాజ్యము నందు ఉన్నది. ఈ విధముగానే ఆయన దేవుని రాజ్యమును బోధించగలిగినాడు. ఆత్మీయ రాజ్యమును గూర్చి మనలో లేని దానిని మనము సమర్థవంతముగా బోధించ లేము, ఉపదేశించలేము.

"ఆదాము మొదలుకొని యేడవవాడైన హనోకు" దేవునితో నడచినవాడై, భౌతిక మరణమును తప్పించుకొనినాడు (ఆది. 5:24; యూదా 14). హనోకు విశ్వాసము దేవుని సంతోషపరచినది, కాబట్టి, అతడు భౌతికముగా మరణించకముందు తన శరీరము నుండి "ఆత్మ"ను దేవుడు కొనిపోయినాడు (హెబ్రీ. 11:5, 6; 1 కొరింథీ. 15:50). మన గత అధ్యయనములందు, నోవహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు మరియు మోషే యొక్క విశ్వాసమును వారి క్రియలలో మనము చూడగలిగి నాము. (హెబ్రీ. 11:7-28). వ్యక్తిగతముగా దేవుని రాజ్యమును వారిలో గుర్తించుట కొరకు మరియు వారి ద్వారా దేవుని క్రియల వలన ప్రభావితమైన వారిలో గుర్తించుట కొరకు మనము సూత్రమును అన్వయిస్తాము.

"నోవహు దేవునితో కూడ నడచిన వాడు" ఆది. 6:9. "విశ్వాసమును బట్టి నోవహు అదివరకు చూడని సంగతులను గూర్చి దేవునిచేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై, తన యింటివారి రక్షణ కొరకు ఒక ఓడను సిద్ధము చేసెను" హెబ్రీ. 11:7. ఈ వృత్తాంతము కుటుంబ సందర్భములో

ఏర్పాటు చేయబడినదని దయచేసి గమనిం చుము. మానవుల కొరకైన దేవుని రాజ్యము యొక్క మన అధ్యయనములో ప్రతిది కుటుంబమునకు సంబంధించి ఉంటుంది. "భలత్కారము"తో నిండియున్న సమాజ ములో నివసిస్తూ చెడిపోయిన మనస్సులతో లోకమంతట నిండియున్న ప్రజలలో నుండి ఆయన రాజ్యములో పిల్లలను కలిగియుండుట అసాధ్యమని దేవుడు నిర్ణయిం చుకొనినాడు (ఆది. 6:11). దేవుని నిబంధనలనందు పరీక్షింపబడిన అతని విశ్వాసముపై ఆధారపడి నోవహు నీతిమంతుడుగా లెక్కింపబడినాడు; కాబట్టి, నీతిని ప్రకటించు వాడైనాడు (2 పేతురు 2:5). దేవుడు "తుడిచివేసిన" ప్రజలతో నోవహు నీతిని అభ్య సించినాడు (ఆది. 6:9, 13; 1 యోహాను 3:7, 8). తాను బోధించి, తాను విశ్వసించిన దానిని అభ్యసించినాడు (హెబ్రీ. 11:1). అతడు మాట్లాడిన విధముగా నడచినాడు.

దేవుడు నోవహు అవసరతలను మరియు అతని కుటుంబ సభ్యులందరి సహజ అవసరతలను తీర్చినాడు. దేవుని సహవా సములో చేర్చబడిన భూ సంబంధమైన కుటుంబముగా వారికి భద్రత మరియు సాంఘిక అంగీకారము కలిగియున్నవి. వారి ప్రాథమిక సంబంధము కొరకు మరియు వారి లైంగిక అవసరతల తృప్తి కొరకు ప్రతి వ్యక్తి తన జీవిత భాగస్వామిని కలిగిఉన్నారు. "దేవుడు ఆజ్ఞాపించిన" విధముగా, వారికేమి చెప్పబడినదో వారు దానిని సాధించినారు (ఆది. 6:22). దేవుడు ప్రసన్నుడవుట వలన, వారి ఆత్మీయ అవసరతలైన మెప్పు, మహిమ మరియు నిరీక్షణ కొరకు వారు అక్షయులు అయిన తరువాత ఈ అవసరతల నిత్య సంతృప్తి కొరకైన నిరీక్షణ కలిగినవారై వాటి తాత్కాలిక తృప్తిని అనుభవించినారు (రోమా 2:7, 10). మన సహజ అవసరతల నిత్యసంతృప్తి కొరకైన క్రైస్తవుల నిరీక్షణ, తండ్రియైన దేవుని, యేసుక్రీస్తును మన మెందుకు ప్రేమిస్తాము మరియు పరిశుద్ధాత్మతో మనమెందుకు సహవాసము కలిగి యుంటాము అనునదే (2 కొరింథీ. 13:14).

దేవుడొక ప్రణాళికను ఏర్పాటును చేసినాడు, అది నోవహు మరియు అతని కుటుంబము యొక్క సహజ అవసరతల అన్నింటికి తృప్తిని ఇచ్చినది. ఆయన ఏర్పాటు నందు వారు విశ్వాసము కలిగియున్నారు. వారు మేలుచేత కీడును జయించుట నేర్చుకొనుచుండగా, వారి విశ్వాసమును బట్టి దేవుడు వారిని నీతిమంతులుగా లెక్కించి నాడు (రోమా 12:21). సంఖ్యాపరముగా, జలప్రళయపు కథలో సాతానుడు విజయుడు, అయితే కథలోని వృత్తాంతమిది కాదు. ఆయన రాజ్యములో పిల్లల కొరకు మానవులలో శేషమును కాపాడు దేవుని గూర్చిన వృత్తాంతమిది (రోమా 9:27). నోవహు అతని కుటుంబము దేవుని చిత్తమును జరిగించి యుండుటను బట్టి, దేవుని రాజ్యము వారిలో ఉన్నదని మనము ముగింపునకు రావచ్చును. వారు దేవుని చిత్తమును జరిగించి నారు ఎందుకంటే, భూమిమీద ఉండగా యేసు బయలు పరిచిన జీవితము వారిలో ఉన్నది. మానవులకు సాక్ష్యమిచ్చుటకు యేసు భూమిమీద దేవుని చిత్తప్రకారము జీవించినాడు (హెబ్రీ. 5:7-10). మానవుల ఆత్మలకు ఇది జీవ నియమము. దేవుని చివరి మరియు నూతన నిబంధన నందలి ధర్మవిధి ఇది (హెబ్రీ. 8:10).

ఈ పాఠము ప్రారంభములో చెప్పబడిన నాలుగు మూలకాలు నోవహు కథలో ఎలా చూపించబడినవో మనము గుర్తించినాము. అబ్రాహాము ఆయన సంతానమును గూర్చిన దేవుని కథలో కూడ అవి చూపించబడినవి. సర్వశక్తిమంతుడై దేవుడు, వారి ఆత్మీయ, భౌతిక అభివృద్ధి కొరకు రాజులపైన, ప్రకృతిపైన తన అధికారమును ప్రయోగించినాడు (ఆది. 12:17; 14:17; 19:24; 26:6-11; 50:7, 19-21). వారి, వారి కుటుంబ సభ్యులందరి భౌతిక అవసరతల కొరకు దేవుడు ఏర్పాటుచేసినాడు (ఆది. 13:2; 24:66; 26:12-15; 30:41-43; 46:26, 27; 47:5, 6). మెల్కీసెదెకు యాజకత్వము పనిజేస్తున్నది; అయినప్పటికి, ఒకే ఒక చర్య యొక్క చరిత్ర మనము కలిగియున్నాము ఈ "వ్యక్తిగత వృత్తాంతము"లో యాజకుని ద్వారా దీవెన కొరకు అబ్రాహాము దేవుని సమీపించినాడు (ఆది. 14:18). ఆదాము నుండి మోషే వరకు "వాగ్దాన పిల్లల" కొరకు మెల్కీసెదెకు యాజకత్వము పనిచేసినదని మనము తలంచవచ్చును (హెబ్రీ 7:3, 4). అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు అందరూ విశ్వాసులతో చేర్చబడుటను బట్టి, వారు నిబంధనను పాటించువారని కూడ మనము తలంచవచ్చును (ఆది. 17:8, 9). దేవుని నిబంధననందలి వారి విశ్వాసము వలన వారు నీతిమంతులుగా తీర్చబడినారు (ఆది. 15:6). వారు దేవుని రాజ్యము నందు ఆయనతో సహవాసము కలిగియున్నారు. యాకోబు సహోదరుడైన ఏశావు తన జ్యేష్టత్వమును అమ్ముకొనుటను బట్టి మారుమనస్సు పొందనవకాశము లేక తప్పిపోయినాడు (హెబ్రీ .12:16, 17).

నశించిపోని అనగా నరకమునకుపోని ప్రజలెవరనగా దేవుని రాజ్యములో ఉన్న ప్రజలు మాత్రమే (మార్కు 9:47, 48). భూమిమీద నివసిస్తున్న పరిపక్వత చెందని పిల్లలు దేవుని రాజ్యములో ఉన్నారు. పరిపక్వత చెందిన ప్రజలు వారు పాపము చేసి నప్పుడు పౌరసత్వమును పోగొట్టుకొంటారు. క్రీస్తు వచ్చిన తరువాత తిరిగి జన్మించుట ద్వారా ప్రజలు విడిపింపబడుతున్నారు (యోహాను 1:12, 13). నూతన ఆత్మీయపుట్టుక యొక్క ఆశీర్వాదమును ఇశ్రాయేలీయులు కలిగిలేరు; అయితే, లేవీయ యాజకత్వము ద్వారా నిబంధనలనందలి వారి విశ్వాసమును బట్టి దేవుడు వారిని రక్షించు పని చేసి యున్నాడు. ధర్మశాస్త్రము వారిని రక్షించలేదు గాని దేవుని నిబంధననందలి వారి విశ్వాసము వారికి అమూల్యమైనది మరియు దేవుని సంతోషపరుచునది.

పాత నిబంధన కథలో పట్టబడుట తేలికే అయితే "ప్రజలలో ఆయన చిత్తము జరిగించుట"కు ఒక స్థాయిని నిర్వహించుటకు దేవుడెలా చూస్తున్నాడను విషయమును కోల్పోతాము. ఇక్కడే మనమెప్పుడూ ఆయన రాజ్యమును కనుగొంటాము. దేవుడు వారిని ఎలా సృజించినాడను

ఉద్దేశము, విధానము కొరకు, వారిని రక్షించుటకు సర్వశక్తుడైన దేవుని అధికారమునందు విశ్వాసముగల ప్రజల ద్వారా దేవుని చిత్తము జరిగించబడుతుంది. పాత నిబంధనలోని దేవుని కథనందలి ఈ ప్రజలందరు దేవుడిచ్చిన వారి అవసతరల కొరకు తృప్తిని కనుగొన వెదకుచున్నారు.

ప్రతి ప్రధాన సంఘటన నందు వారి సహజ అవసరతల కొరకు దేవుడు జాగ్రత్తగా చేస్తున్న ఏర్పాట్లను మనము చూడవలసిన అవసరమున్నది. ఆయన ఏర్పాట్లలో విశ్వాసము కలిగిన ప్రజలు దేవుని "వాగ్దాన పిల్లలు" అయినారు. వారు నిరీక్షణతో జీవించినారు. వారు సంతోషముగా జీవించు మార్గమును "వెదకి, తట్టి, కనుగొను"టకు ఇది వారికి శక్తినిచ్చినది (మత్తయి 7:7-8). ఈ విధముగా దేవుని రాజ్యము వారిలో ఉన్నది. దేవుని నిబంధననందలి వారి విశ్వాసము ద్వారా సాతాను ప్రణాళికల నుండి వారు స్వతంత్రులుగా ఉండగలరు-వారు మంచేదో తెలిసికొని చెడును విడిచిపెట్టవలసి యున్నది గనుక దేవుని కృప వారికి నిరంతరము అవసరమైయున్నది. ఆయన నిబంధననందలి వారి విశ్వాసమును బట్టి వారు నీతిమంతులైనట్లుగా ఆయన వారిని లెక్కించినాడు. ఆయన నిబంధనలు, లేవీయ యాజకత్వము క్రింద కొన్ని జంతువుల రక్తబలి కూడ చేర్చబడియున్నవి. పాత నిబంధన ప్రజలలో దేవుని రాజ్యమును మనము చూడవలసిన అవసరమున్నది; అయితే అది ఇశ్రాయేలు భౌతిక రాజ్యమునందు కనుగొనబడదు. విశ్వాసము ద్వారా జీవించిన కొద్దిమంది ప్రజల ద్వారా దేవుని చిత్తము సంతృప్తికరముగా జరిగినట్లు హెబ్రీ గ్రంథకర్త మనకు నమ్మిక కలిగించినాడు. అనేక మంది ఇశ్రాయేలీయులు దేవుని రాజ్యమును వారిలో కలిగిఉన్నారని అపొస్తలుడైన పౌలు మనకు నమ్మిక కలిగించినాడు; అయితే "సముద్రపు ఇసుక రేణువులంత లెక్కింపబడిన" అబ్రాహాము సంతానము సాతాను చీకటి రాజ్యము నుండి శేషము మాత్రమే రక్షింపబడినారు (రోమా 9:27; 11:1-7).

"జగత్తు పునాదికి ముందు" దేవుని మనస్సులో ఏమున్నదను స్పష్టమైన అవగాహన కలిగిన క్రైస్తవులు, పాత నిబంధన ప్రజలనందలి కథలలో దేవుడు తన రాజ్య ప్రత్యక్షతను నిర్వహించుట చూచుటకు మనస్సులో ఉద్దేశము కలిగిఉంటారు. పాత నిబంధనలో దేవుని రాజ్యపు స్పష్టమైన దృశ్యము కలిగియున్న క్రైస్తవులు, యేసు దేవుని రాజ్యమును బోధించుట వినుట కొరకు మనస్సులో సరియైన ఉద్దేశము కలిగి ఉంటారు (మత్తయి 4:17). ఇందు కొరకే క్రీస్తు భూమిమీదకు వచ్చియున్నాడు (లూకా 4:43). ప్రజలు తమ మారుమనస్సునందు క్రొత్తనిబంధనను అంగీకరించుటకు ఇష్టపడనంతవరకు, మానవుల పాపముల కొరకు యేసు సిలువపై మరణించుటను గూర్చి ప్రకటించుట అంత ప్రయోజన కరము కాదు. దేవుని సందేశము స్పష్టముగా ఉన్నది.

లూకా 3:7-9. అతను తనచేత బాప్తిస్మము పొందవచ్చిన జనసమూహములను చూచి -సర్పసంతానమా, రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధిచెప్పిన వాడెవడు? మారుమనస్సుకు తగిన ఫలములు ఫలించుడి -అబ్రాహాము మాకు తండ్రి అని మీలో మీరనుకొన మొదలు పెట్టు కొనవద్దు; దేవుడు ఈ రాళ్ళవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింప గలడని మీతో చెప్పుచున్నాను ఇప్పుడే గొడ్డలి చెట్లవేరున ఉంచబడి యున్నది. గనుక మంచి ఫలము ఫలించని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడునని చెప్పెను.